# తొలివెలుగు

జాతీయ దిన పత్రిక

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 41 21-2-2026 వెల: రూ.2/- పేజీలు: 06



విలేకరులు కావలెను

తొలివెలుగు జాతీయ దిన పత్రిక మన భాష.. మన పత్రిక..

www.epaper.tholivelugu.com

Contacts

తెలంగాణ

94911 34365

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.




## ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసన

- అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన
- ఇది సిగ్గులేని చర్యని బీజేపీ విమర్శ, రాజ్యాంగ హక్కని కాంగ్రెస్ సమర్థన
- రైతు ప్రయోజనాలపై రాజీపడలేదని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం
- అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్న సదస్సులో ఘటనపై రాజకీయ దుమారం

# ట్రంప్ టారిఫ్‌లు చట్టవిరుద్ధం



- ట్రంప్ విధించిన గ్లోబల్ టారిఫ్‌లలో చాలా వరకు చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు
- అధ్యక్షుడు తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని 6-3 మెజారిటీతో స్పష్టం
- స్టీల్, అల్యూమినియం వంటి ప్రత్యేక టారిఫ్‌లకు ఈ తీర్పు వర్తించదు
- తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్లు లాభాల్లోకి, ట్రేడ్ అనిశ్చితికి తెర
- ట్రంప్ రెండోసారి అధికారంలోకి వస్తే అనుసరించే ఆర్థిక విధానానికి ఇది పెద్ద దెబ్బ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలకు సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన విస్తృత టారిఫ్‌లను (దిగుమతి సుంకాలు) అమెరికా సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. 1977 నాటి అత్యవసర చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు 6-3 మెజారిటీతో సంచలన తీర్పు

## నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..




- ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో అడోబ్, ఆరామ్‌కో, ఎన్విడియా వంటి దిగ్గజాలతో సీఎం భేటీ
- ఏఐ లివింగ్ ల్యాబ్స్, డిజైన్ ఇంజనీరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కీలక చర్చలు
- టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద వనరని స్పష్టం చేసిన చంద్రబాబు
- పాఠశాలల్లో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు లెగో సంస్థతో సంప్రదింపులు

ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీకి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక చర్చలు జరిపారు. టెక్ నైపుణ్యాలున్న యువశక్తే రాష్ట్రానికి అతిపెద్ద వనరని, వారిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ వంటి భవిష్యత్ రంగాల్లో ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ-ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా పలు అంతర్జాతీయ టెక్ దిగ్గజ కంపెనీల అధినేతలతో ఆయన వేర్వేరుగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్చలు జరిపారు.

మిగతా 2లో

## ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం..

- హైదరాబాద్ అనువైన ప్రదేశం: ఏఐ సదస్సులో రేవంత్ రెడ్డి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష
- జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి

మన దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ పరిణామాలను పర్యవేక్షించడానికి, ఇతర అవసరాల కోసం వార్ రూమ్ అవసరమని, ఇలాంటి వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని ఆయన అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు-2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి కంటే కృత్రిమ మేధ (ఏఐ) ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందని అన్నారు. ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి నగరంలో ప్రతి ఆరు నెలలకోసారి ఏఐకి సంబంధించిన సదస్సులు జరగాలని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.



మిగతా 2లో

## కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డికి స్వల్ప అస్వస్థత

- నిమ్స్ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు
- వాంతులు, విరేచనాల కారణంగా అస్వస్థత
- ఫుడ్ పాయిజన్ అయినట్లు చెబుతున్న కుటుంబ సభ్యులు

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వాంతులు, విరేచనాల కారణంగా అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. ఆయనకు ఫుడ్ పాయిజన్ అయినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. నిమ్స్ వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు.

మిగతా 2లో



## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం..

- ఛార్జ్‌షీట్ వెనక్కి పంపిన నాంపల్లి కోర్టు
- అల్లు అర్జున్ సహా 23 మందిపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు
- సాంకేతిక లోపాలను గుర్తించిన నాంపల్లి కోర్టు
- హార్డ్ డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లు, సీడీలను జత చేయకపోవడంతో వెనక్కి పంపిన కోర్టు

2లో


## చంద్రబాబును ఉద్దేశించి తాను ఏమీ అనలేదన్న అంబటి

- పెమ్మసాని 18 రోజులు సినిమా చూపించాడు..
- పారిపొమ్మని సీఐ చెప్పాడు: అంబటి రాంబాబు
- రాత్రి 2 గంటల సమయంలో పోలీసులు తనను కొట్టేందుకు యత్నించారని వెల్లడి
- తన ఇంటిపై దాడి చేసిన వారంతా కమ్మవారేనన్న అంబటి
- పెమ్మసాని మూల్యం చెల్లించాల్సిందేనని వ్యాఖ్య
- ముద్రగడను కోల్పోవడానికి సిద్ధంగా లేమన్న మాజీ మంత్రి

2లో

## కృష్ణమ్మ ఒడ్డున గోదావరి నేతలకు లోకేశ్ విందు...

- కూటమి ప్రజాప్రతినిధుల కోసం మంత్రి లోకేశ్ ఆత్మీయ విందులు
- రాజమండ్రి, నర్సాపురం నేతలకు ఉండవల్లిలో ఆతిథ్యం
- కుటుంబ సమేతంగా హాజరై సందడి చేసిన ఎమ్మెల్యేలు, ఎంపీలు
- మూడు పార్టీలు కాదు ఒకే కుటుంబమని చాటిచెప్పిన నేతలు
- మహిళలకు మంగళగిరి పట్టుచీరలను బహూకరించిన లోకేశ్



## ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం..

ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. హైదరాబాద్‌కు వచ్చి పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి టెక్ సంస్థలను కోరారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని అన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుంటే వ్యవసాయం సహా అన్ని రంగాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏఐ మానవ జీవితాల్లో పెను మార్పులు తీసుకువస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండవచ్చని, అదే మనిషి సృష్టించిన ఏఐ ఫలితాలను మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం, ఏఐ శకం వచ్చిందని పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలకు భారతీయులే సీఈవోలుగా ఉన్నారని గుర్తు చేశారు.

## ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసన

ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేపట్టిన నిరసన తీవ్ర రాజకీయ దుమారం రేపింది. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్నట్లుగా వార్తలు వస్తున్న వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు షర్ట్‌లు విప్పి ప్రదర్శన చేశారు. ఈ ఘటనతో కాంగ్రెస్, బీజేపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం మొదలైంది. ఈ నిరసనను కాంగ్రెస్ పార్టీ గట్టిగా సమర్థించుకుంది. "దేశంలోని యువత, రైతులు, వ్యాపారుల ఆగ్రహాన్ని యూత్ కాంగ్రెస్ సహచరులు తమ నిరసన రూపంలో వ్యక్తం చేశారు" అని 'ఎక్స్' సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. "అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడం ద్వారా నరేంద్ర మోదీ మన యువత, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలపై దాడి చేశారు. దేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారు" అని తీవ్ర ఆరోపణలు చేసింది. నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ప్రజల గొంతుకను వినిపిస్తామని పేర్కొంది. కాంగ్రెస్ నిరసనపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. అంతర్జాతీయ సదస్సుకు అంతరాయం కలిగించినందుకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా ఈ నిరసనను "చొక్కాలు లేని, బుర్ర లేని, సిగ్గులేని చర్య"గా అభివర్ణించారు. ఇది దేశానికి అవమానకరమని, భారత్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, సుందర్ పిచాయ్ వంటి అంతర్జాతీయ ప్రముఖులు హాజరైన సదస్సులో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ, రైతు ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యత అని, ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేసింది. ఒప్పందం పూర్తి వివరాలు వచ్చే నెలలో వెల్లడవుతాయని తెలిపింది. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు క్యూఆర్ కోడ్‌లతో భారత్ మండపంలోకి ప్రవేశించి ఈ నిరసన చేపట్టారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డికి స్వల్ప అస్వస్థత

కాగా, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల అంశంలో జీవన్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. జగిత్యాలలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన సంజయ్ కుమార్ కాంగ్రెస్‌తో కలిసి ఉండటాన్ని జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. ఇటీవల జగిత్యాల మున్సిపాలిటీలో ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న తన వర్గానికి 20 టిక్కెట్లు ఇచ్చి, సంజయ్ కుమార్ వర్గానికి 30 టిక్కెట్లు ఇచ్చారని ఆరోపించారు. ఫలితాలు వెలువడిన తర్వాత సంజయ్ కుమార్ వర్గానికి ఛైర్మన్ పదవిని ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం..

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మరోసారి కీలక పరిణామం చోటు చేసుకుంది. చిక్కడపల్లి పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్‌షీట్‌ను నాంపల్లి కోర్టు వెనక్కి పంపించింది. దీనిని వెనక్కి పంపించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ కేసులో అల్లు అర్జున్ సహా 23 మందిపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. అయితే ఛార్జ్‌షీట్‌లో నాంపల్లి కోర్టు సాంకేతిక లోపాలను గుర్తించింది. ఎవిడెన్స్ మెటీరియల్ సమగ్రంగా లేదని, సాక్ష్యాలకు సంబంధించిన హార్డ్ డిస్కులు, పెన్ డ్రైవ్‌లు, సీడీలను జతచేయకపోవడంతో కోర్టు ఛార్జ్‌షీట్‌ను వెనక్కి పంపించింది. ఎలాంటి లోపాలు లేకుండా ఫార్మాట్ ప్రకారం, ఛార్జ్‌షీట్‌లో పొందుపరిచిన అన్నింటికి ఆధారాలతో మరోసారి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని చిక్కడపల్లి పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. గతంలో రెండుసార్లు కూడా ఛార్జ్‌షీట్‌లో సాంకేతిక కారణాలు చూపిస్తూ కోర్టు వెనక్కి పంపించింది.

## వైసీపీ ఎమ్మెల్సీ సవాల్ కు మంత్రి సుధారాణి కౌంటర్

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో వైసీపీ సభ్యులు వెంకటేశ్వరస్వామి ఫొటోలు పట్టుకుని చెప్పులు, బూట్లతో ఆందోళన చేపట్టడంపై కూటమి నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు సవాల్ విసిరారు. చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో సభలోకి వెళ్లినట్లు ఒక్క ఫొటో లేదా వీడియో చూపిస్తే ఎమ్మెల్సీగా రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. వెంటనే స్పందించిన మంత్రి సంధ్యారాణి వైసీపీ సభ్యులు చెప్పులతో ఉన్న వీడియోను బయటపెట్టారు. "స్వామి వారి ఫొటోలను ప్లకార్డుల తరహాలో వాడటం దుర్మార్గం. ఒకరు తలకిందులుగా పట్టుకున్నారు, ఇంకొకరు నిరసన అవ్వగానే టేబుల్‌పై పడేశారు. వీళ్లకు దేవుడంటే భయం, భక్తి లేవు. దేనికోసం డిమాండ్ చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. వికృత చేష్టలతో స్వామివారిని అవమానించడం కలచివేస్తోంది" అని విమర్శించారు. మాధవరావు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పడంపై పురందేశ్వరి ఫైర్

కాంగ్రెస్ పార్టీ తీరు దేశానికి తీవ్ర అవమానకరంగా ఉందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు. భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం గందరగోళం సృష్టించిందని ఆమె మండిపడ్డారు. దేశ గౌరవాన్ని పక్కనపెట్టి, అంతర్జాతీయ వేదికపై భారత్‌ను అగౌరవపరిచేలా వ్యవహరించిందని ఆరోపించారు. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ.. "భారత్ తన సాంకేతిక నాయకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే సమయంలో, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సమ్మిట్ వేదిక వద్ద చొక్కాలు విప్పి గందరగోళం సృష్టించారు. అంతర్జాతీయంగా మన దేశాన్ని అవమానించడానికే ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడ్డారు," అని పురందేశ్వరి పేర్కొన్నారు. భారత్ ఒక టెక్నాలజీ దిగ్గజంగా ఎదిగేందుకు కృషి చేస్తున్న తరుణంలో ఇలాంటి ప్రవర్తన దేశ పతనానికి దారితీస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "రాజకీయ వ్యతిరేకత ఉండొచ్చు, కానీ దానికోసం దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా దిగజార్చడం సరికాదు.


# అమెరికా సుప్రీంకోర్టు సంచలన తీర్పు



వెలువరించింది. ట్రంప్ కార్యనిర్వాహక అధికారాలకు కన్జర్వేటివ్ మెజారిటీ ఉన్న కోర్టు కళ్లెం వేయడం అరుదైన ఘటనగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఈ తీర్పుపై మెజారిటీ తరఫున అభిప్రాయాన్ని రాసిన ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్, అధ్యక్షుడి అధికారాల పరిధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. "అపరిమితమైన మొత్తంలో, కాలపరిమితి లేకుండా, విస్తృత స్థాయిలో ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అసాధారణ అధికారాన్ని అధ్యక్షుడు కోరుతున్నారు. రాజ్యాంగబద్ధంగా చూసినప్పుడు, అటువంటి అధికారాన్ని వినియోగించుకోవాలంటే కాంగ్రెస్ (అమెరికా పార్లమెంట్) నుంచి స్పష్టమైన అనుమతి ఉండాలి. కానీ, ట్రంప్ ఆధారపడిన 1977 చట్టానికి ఆ స్థాయి అధికారం లేదు" అని రాబర్ట్స్ తన తీర్పులో పేర్కొన్నారు. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) కింద అధ్యక్షుడికి అసాధారణ పరిస్థితుల్లో దిగుమతులను నియంత్రించే అధికారం మాత్రమే ఉందని, టారిఫ్‌లు విధించే అధికారం లేదని కోర్టు తేల్చి చెప్పింది. "ఆర్థిక లేదా విదేశీ వ్యవహారాల్లో మాకు ప్రత్యేక నైపుణ్యం ఉందని చెప్పడం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం మాకు కేటాయించిన పరిమిత పాత్రను మాత్రమే పోషిస్తున్నాం. ఆ పాత్రను నిర్వర్తిస్తూ, ఐఈఈపీఏ చట్టం అధ్యక్షుడికి టారిఫ్‌లు విధించే అధికారాన్ని ఇవ్వలేదని మేము స్పష్టం చేస్తున్నాం," అని జస్టిస్ రాబర్ట్స్ వివరించారు. ఫెంటానిల్, వాణిజ్య లోటు వంటి అంశాలను జాతీయ అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన ట్రంప్, ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకుని చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ దేశాలపై ప్రతీకార టారిఫ్‌లు అమలు చేశారు. ఇందులో భాగంగానే భారత్‌పై 18 శాతం టారిఫ్ విధించారు. దాదాపు 50 ఏళ్ల చరిత్ర ఉన్న ఐఈఈపీఏ చట్టాన్ని టారిఫ్‌ల కోసం ఉపయోగించిన తొలి అధ్యక్షుడు ట్రంప్ కావడం గమనార్హం. అయితే, ఉక్కు, అల్యూమినియం, రాగి వంటి ఉత్పత్తులపై విధించిన రంగాల వారీ టారిఫ్‌లకు ఈ తీర్పు వర్తించదు. వాటిని వేరే చట్టాల కింద విధించడంతో అవి యథావిధిగా కొనసాగుతాయి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఇప్పటికే చెల్లించిన బిలియన్ల డాలర్ల టారిఫ్‌లను తిరిగి పొందేందుకు కంపెనీలు ప్రయత్నాలు ప్రారంభించే అవకాశం ఉంది. కాస్ట్‌కో, టయోటా గ్రూప్, రెవ్లాన్ వంటి వందలాది కంపెనీలు ఇప్పటికే ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్నాయి. ఈ తీర్పు ట్రంప్ ప్రభుత్వానికి పెద్ద ఓటమి అయినప్పటికీ, టారిఫ్‌లు విధించే రాజ్యాంగబద్ధమైన అధికారం కాంగ్రెస్‌కు ఇప్పటికీ ఉంది.

# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..

ఏపీ పెవిలియన్‌లో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్‌కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుకైర్, లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్, ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, ఖోస్లా వెంచర్స్ ఎండీ వినోద్ ఖోస్లా వంటి ప్రముఖులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ సందర్భంగా, ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని చంద్రబాబు వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని కోరారు. ఇందుకు స్పందించిన శంతను నారాయణ్, విద్యార్థులు, నిపుణులకు నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు, పౌరసేవల డిజిటలైజేషన్ వంటి అంశాలపై కూడా ఇరువురి మధ్య ఫలప్రదమైన చర్చ జరిగింది. ప్రపంచ ఇంధన దిగ్గజం సౌదీ ఆరామ్‌కో ప్రతినిధులతో ముఖ్యమంత్రి జరిపిన చర్చల్లో ఏపీలో సౌర విద్యుత్‌తో సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు రాష్ట్రం అత్యంత అనువైన ప్రాంతమని, ఇక్కడ కార్యకలాపాలు విస్తరించాలని ఆరామ్‌కోను ఆహ్వానించారు. ఏఐ చిప్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఎన్విడియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టా రెడ్‌మెండ్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న 'ఏపీ ఫస్ట్' ప్రాజెక్టులో పాలుపంచుకోవాలని కోరారు. ఆటోడెస్క్ సీఈఓ మైక్ హేలీతో మాట్లాడుతూ.. ఏపీలో డిజైన్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కోసం ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) అభివృద్ధి చేయాలని సూచించారు.

### పాఠశాల స్థాయి నుంచే టెక్నాలజీ విద్య

పాఠశాల విద్యార్థులకు చిన్నతనం నుంచే టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు లెగో ఎడ్యుకేషన్ సంస్థ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్‌ను కోరారు. విశాఖపట్నంలో 'లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు. క్వాంటెలా ఇంక్ ఛైర్మన్ శ్రీధర్ గధితో సమావేశమై స్మార్ట్ గవర్నెన్స్, పౌరసేవల్లో ఏఐ సొల్యూషన్స్ వినియోగంపై చర్చించారు.

సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ సమ్మిట్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించారు. ఎన్విడియా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం, వైద్యం, పరిశ్రమల్లో ఏఐ వినియోగం ద్వారా వస్తున్న ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టాటా సంస్థ ఏపీలో అమలు చేస్తున్న 'సంజీవని' (డిజిటల్ హెల్త్ రికార్డులు), డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రదర్శించింది. రోబోటిక్స్, ఏఐ ఆధారిత సేవల గురించి సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ, నాలెడ్జ్ ఎకానమీలో అగ్రగామిగా నిలపాలన్న తన దార్శనికతను చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు.

## చంద్రబాబును ఉద్దేశించి తాను ఏమీ అనలేదన్న అంబటి

మూడు కేసులకు సంబంధించి 18 రోజుల పాటు మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ మూడు కేసుల్లో బెయిల్ మంజూరు కావడంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పై మండిపడ్డారు. "24 గంటల్లో సినిమా చూపిస్తానన్నావ్... 18 రోజులు సినిమా చూపించావు. ఇందులో ఎవరు హీరో? నేనే హీరో. మీరు విలన్లు అయ్యారు" అని అన్నారు.

**మీడియాతో మాట్లాడుతూ అంబటి చేసిన కీలక వ్యాఖ్యలు ఇవే:**

ఇరవై రోజులుగా ఎన్నో జరిగాయి. ఏం జరిగిందో ప్రజలు అర్థం చేసుకున్నారు.

జనవరి 31 అర్ధరాత్రి నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు బెయిల్ ఇవ్వడంతో మొన్న విడుదల అయ్యాను.

ఈ 18 రోజులు మాట్లాడే అవకాశమే రాలేదు. నా కూతురు అందరికీ అర్థమయ్యేలా అన్ని విషయాలు చెప్పింది.

టీడీపీ కట్టిన ఫ్లెక్సీ వద్దకు వెళ్లి మంచి పద్ధతి కాదని చెప్పే ప్రయత్నం చేశాను. ఫ్లెక్సీని నేను చించివేయలేదు.

మరుసటి రోజు గుళ్లలో పూజలు చెయ్యమని పార్టీ నుంచి సమాచారం వచ్చింది. పర్మిషన్ తీసుకుని అక్కడకు వెళ్లాను.

తిరిగి వస్తుంటే కారు అడ్డుకుని అమ్మ, అక్క అంటూ బూతులు తిట్టారు. ఆ తర్వాతే నేను కూడా తిట్టాను.

తర్వాత ఇంటికొచ్చి ఆలోచిస్తే నా అంతరాత్మ ఒప్పుకోలేదు. నేను అన్న మాటలు చంద్రబాబును ఉద్దేశించి కాదు. ఇంటికి వచ్చిన తర్వాత పశ్చాత్తాపానికి గురయ్యాను.

ఐదు గంటలకు ఇంటివద్దకు పలు నియోజకవర్గాల నుంచి భారీగా జనం వచ్చారు. నా కుటుంబ సభ్యులు, మనవళ్లు ఇంట్లో ఉన్నారు. ఏడు గంటలపాటు టీడీపీ గూండాలు రచ్చ చేశారు. ఇంటిపై దాడి చేసిన వారంతా కమ్మవారే. పోలీసుల అండతో రెచ్చిపోయారు. ఎక్కడైనా పోలీసులు, గూండాలు ఒక్కటవుతారా?

వైసీపీ వారిని మా ఇంటి వద్దకు రానివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. పారిపోవాలని సీఐ గంగా వెంకటేశ్వర్లు నాతో చెప్పారు. పారిపోవడం కన్నా చచ్చిపోవడం మేలని నేను చెప్పాను.

పోలీసులు నన్ను తీసుకెళ్లి లాకప్ లో పెట్టారు. రాత్రి 2 గంటలకు స్టేషన్ పైకి తీసుకెళ్లి నన్ను కొట్టడానికి ప్రయత్నించారు. కానీ కొట్టలేదు. నన్ను కొట్టడానికి ప్రయత్నించడంపై న్యాయపోరాటం చేస్తా.

నల్లపాడు సీఐ వంశీ రిమాండ్ రిపోర్ట్ లో... "కమ్మ నా కొడకల్లారా" అని తిట్టానని రాశాడు. నా ఇద్దరు అల్లుళ్లు కమ్మవారే. కులాల పేరుతో రెచ్చగొడుతున్నది మీరే.

పెమ్మసాని చంద్రశేఖర్ మూల్యం చెల్లించే రోజు వస్తుంది. తప్పక మూల్యం చెల్లించాల్సిందే.

పోలీసులతో హత్యలు చేయించడం చంద్రబాబుకు అలవాటే. ఆ అలవాటు నారా లోకేశ్ కి వచ్చింది.

నేను కమ్మ వ్యతిరేకిని కాదు. నన్ను నిర్మూలించాలని రెడ్ బుక్ లో రాసుకున్నారట.

చంద్రబాబు కమ్మని ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ కాపుకాస్తున్నాడు. వంగవీటి రంగాను కోల్పోయాం. ముద్రగడను కోల్పోవడానికి సిద్ధంగా లేము.

## కృష్ణమ్మ ఒడ్డున గోదావరి నేతలకు లోకేశ్ విందు...

రాజకీయాల్లో కుటుంబ విలువలకు, సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొత్త ఒరవడి సృష్టిస్తున్నారు. కూటమిలోని ప్రజాప్రతినిధుల కోసం ఆయన ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ విందు సమావేశాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నాడు... రాజమండ్రి, నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులకు ఘనంగా ఆతిథ్యమిచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల కోసం ఉండవల్లిలోని తన నివాసంలో కుటుంబసమేతంగా విందు ఏర్పాటు చేశారు. కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం వనభోజనాలను తలపించింది. గోదావరి జిల్లాల నుంచి వచ్చిన అతిథులకు లోకేశ్ దంపతులు ఘన స్వాగతం పలికి, మర్చిపోలేని ఆతిథ్యం ఇచ్చారు. పెద్దల మధ్య సంభాషణలు, పిల్లల ఆటపాటలు, మహిళల పలకరింపులతో ఆ ప్రాంగణమంతా సందడిగా మారింది. టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన నేతలంతా తమ కుటుంబాలతో హాజరై.. కూటమి అంటే మూడు పార్టీలు కాదని, అదొకటేనని చాటిచెప్పారు. ఈ సందర్భంగా నేతలు మంత్రి లోకేశ్ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తనకు ఎంతో ఇష్టమైన రత్నం పెన్‌ను లోకేశ్ కు బహుమతిగా ఇచ్చారు. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.. లోకేశ్, బ్రాహ్మణి దంపతుల చిత్రాన్ని వస్త్రంపై ఎంతో కళాత్మకంగా ఎంబ్రాయిడరీ చేసి కానుకగా అందించారు. విందు అనంతరం మహిళలందరికీ లోకేశ్ దంపతులు మంగళగిరి పట్టుచీరలను బహూకరించారు. ఈ ఆత్మీయ విందుకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, బత్తుల బలరామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు తమ కుటుంబసభ్యులతో కలిసి హాజరయ్యారు.






## కోతుల దాడిలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

**వలిగొండ, ఫిబ్రవరి 20 (తొలి వెలుగు):** కోతుల దాడిలో ఓ వృద్ధురాలు తీవ్రంగా గాయపడిన ఘటన వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన పలుసం అంజమ్మ ఇంటి వద్ద ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు చొరబడి ఆమెపై దాడి చేసింది. ఈ క్రమంలో వృద్ధురాలు కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సమీప ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలో కోతులు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల గుంపుల కారణంగా ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో ఉన్న కోతుల బెడదను వెంటనే నివారించాలని, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నిరుద్యోగ యువత పట్టుదలతో వ్యాపారాలను ప్రారంభించాలి

- ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



**గట్టుప్పల్, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** నిరుద్యోగ యువత పట్టుదలతో చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండలం కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎం.వి. హెయిర్ స్టూడియో'ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెయిర్ స్టూడియో యజమానిని అభినందించి ప్రోత్సాహకంగా రూ.25 వేల నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ద్వారా సామాజిక బాధ్యతలో భాగంగా యువతకు, పేదలకు నిరంతరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించడం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయని పేర్కొన్నారు. విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. విద్య, వైద్యం, ఉపాధి అందరికీ సమానంగా లభించినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. స్వయం ఉపాధి కోసం కష్టపడే వారికి తమ వంతు సహాయాన్ని ఎప్పుడూ అందిస్తూనే ఉంటామని భాస్కర్ తెలిపారు.

## యూరియా యాప్‌ను రద్దు చేయాలి

- సామాజిక కార్యకర్త సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** యూరియా సరఫరా కోసం అమలులో ఉన్న ఆన్‌లైన్ యాప్ విధానం వల్ల గ్రామీణ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్త సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. గ్రామాల్లో చదువురాని రైతులు, మహిళా రైతులు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేయలేక అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్‌ఫోన్ లేకపోవడం, యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడం వల్ల యూరియా అందక రైతులు నానా తంతాలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం యాప్‌లో నిల్వలు కనిపించకపోవడం, లోడ్ వచ్చిన వెంటనే కొద్దిమందికే యూరియా దొరకడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితి చిన్న, సన్నకారు రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం యూరియా యాప్ విధానాన్ని పునర్విమర్శించి అవసరమైతే రద్దు చేసి, రైతులకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా దుకాణాల్లో సరిపడా నిల్వలు ఉంచేలా చర్యలు తీసుకోవాలని సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు: కలెక్టర్ హనుమంతరావు

- యాదగిరిగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
- బాలింతతో ఫోన్‌లో పరామర్శ







**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం, ఆలస్యం సహించబోమని హెచ్చరించారు. శుక్రవారం ఆయన యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి నిర్వహణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి చేరుకున్న కలెక్టర్ ముందుగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. విధులకు సమయానికి హాజరుకావడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. గైర్హాజరు సిబ్బందిపై వివరణ కోరుతూ, సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకూడదని ఆదేశించారు. అనంతరం అవుట్‌పేషెంట్ విభాగాన్ని సందర్శించి, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, పరీక్షల సౌకర్యం, మందుల లభ్యతపై ఆరా తీశారు. ఓపీ రికార్డులను పరిశీలించిన కలెక్టర్, గత నెలలో వచ్చిన రోగుల సంఖ్య, సాధారణంగా కనిపిస్తున్న వ్యాధులు, ప్రత్యేక చికిత్స అవసరమైన కేసుల వివరాలను తెలుసుకున్నారు. జ్వరం, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధుల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మందుల నిల్వ గదిని పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అన్ని ఔషధాలు సరిపడా నిల్వలో ఉన్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు. ఎలాంటి ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, స్టాక్ రిజిస్టర్‌ను క్రమం తప్పకుండా నవీకరించాలని అధికారులకు ఆదేశించారు. అత్యవసర మందులు, ప్రసూతి సేవలకు అవసరమైన పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రసూతి విభాగాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన కలెక్టర్, ప్రసవాల సంఖ్య, గర్భిణుల రిజిస్ట్రేషన్, ప్రసూతి సేవల నాణ్యతపై సమీక్షించారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన ఒక బాలింతకు స్వయంగా ఫోన్ చేసి పరామర్శించారు. శిశువు ఆరోగ్యం, వైద్యుల సేవల తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సంతృప్తికర సేవలు అందాయని ఆమె వెల్లడించడంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగాలంటే గర్భిణులకు సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఆశా, అంగన్‌వాడీ, గ్రామీణ ఆరోగ్య సిబ్బంది గర్భిణులను ముందుగానే నమోదు చేసి, సమయానికి వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి, అవసరమైతే ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో ప్రతి వైద్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, సమస్యలను ఓపికగా వినడం, సమయానికి చికిత్స అందించడం ద్వారా ఆసుపత్రుల ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు. వైద్య రంగంలో పారదర్శకత, బాధ్యతాయుత సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ సూచనల మేరకు ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచేందుకు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

## వి.జే.సాయి కెమికల్ ల్యాబ్‌లో భారీ పేలుడు

- అగ్ని ప్రమాదంలో ఒకరి మృతి
- గ్రామాల్లో భయాందోళన
- ఎల్లగిరి బృందావన్ ప్రమాదం మరువక ముందే మరో విషాదం








**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** జిల్లాలో మరోసారి రసాయన పరిశ్రమలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పోచంపల్లి మండలం ధోతి గూడెం గ్రామ పరిధిలోని వి.జే.సాయి కెమికల్ ల్యాబ్‌లో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రియాక్టర్ పేలుడులో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

సమాచారం ప్రకారం మధ్యాహ్నం సుమారు 1 నుంచి 2 గంటల మధ్య రియాక్టర్ అకస్మాత్తుగా పేలిపోయింది. ఆ సమయంలో భోజన విరామం కావడంతో ఎక్కువ మంది కార్మికులు బయట ఉండటంతో పెను ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనలో ధార పవన్ (ఖమ్మం జిల్లా వాసి) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యులు చౌటుప్పల్ పట్టణంలోని బంగారుగడ్డ ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. పేలుడు ప్రభావంతో రియాక్టర్‌లోని కొంతమేర రసాయనాలు లీకై కంపెనీ ఆవరణ బయటకు ప్రవహించినట్లు ప్రాథమిక సమాచారం. దీంతో అప్రమత్తమైన పోలీసులు, రెవెన్యూ అధికారులు తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని భద్రతా చర్యలు చేపట్టారు. సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి, అవసరమైన జాగ్రత్తలు సూచించారు. పేలుడు శబ్దం సమీప గ్రామాల వరకు వినిపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోంచి బయటకు పరుగులు తీసి ఏమి జరిగిందో తెలుసుకునేందుకు గుమికూడారు. గ్రామాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఘటన స్థలాన్ని ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో వి. శేఖర్ రెడ్డి, పోచంపల్లి పోలీసు అధికారులు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. సాంకేతిక లోపమా? భద్రతా ప్రమాణాల లోటా? అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది. ఇటీవల ఎల్లగిరి ప్రాంతంలోని బృందావన్ రసాయన పరిశ్రమలో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటన మరువక ముందే మరోసారి రసాయన యూనిట్‌లో ప్రమాదం చోటుచేసుకోవడం జిల్లాలో ఆందోళన కలిగిస్తోంది. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు సక్రమంగా అమలవుతున్నాయా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వరుస ప్రమాదాలతో భయాందోళనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖలు తక్షణమే పరిశ్రమలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, భద్రతా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేటి యువతకు ఛత్రపతి శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం

- ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. స్త్రీల పట్ల గౌరవం, ధర్మం పట్ల నిబద్ధత, నిరుపేదల సంక్షేమం కోరుకునే మహనీయుడైన శివాజీ గుణాలను నేటి యువత తమ జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, శివాజీ వంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకుని విద్యా, నైపుణ్యాల అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు. సమాజ అభ్యున్నతికి యువత ముందుండాలని, చరిత్రను తెలుసుకుని దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

- ప్రమాదాల కారణాలపై ఆరా.. అధికారుల సమీక్ష
- స్పీడ్ గన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెంచాలి
- బ్లాక్ స్పాట్స్ వద్ద పక్కాగా సైన్ బోర్డులు
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో జిల్లాలో రోడ్డు భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇటీవల జిల్లాలో జరిగిన ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి, ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రధాన రహదారులపై స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసి వేగ పరిమితి బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మైనర్ బాలురు వాహనాలు నడపకుండా కట్టడి చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని తెలిపారు. పాఠశాల బస్సులన్నీ రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసి లోపాలుంటే వెంటనే సరిచేయాలని సూచించారు. గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న బ్లాక్ స్పాట్ల సంఖ్య, వాటిపై తీసుకున్న చర్యల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ప్రమాద ప్రదేశాల్లో హెచ్చరిక సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు రోడ్ సేఫ్టీ సమావేశాల్లో చర్చించిన అంశాలపై సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అతివేగంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, స్పీడ్ గన్స్‌తో తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి చేస్తూ ఉల్లంఘనలకు జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. బ్లాక్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ అధికారి సరిత తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.







# 12వ వార్డు కౌన్సిలర్ చిరంజీవి యాదవ్‌కు ఘన సన్మానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** చౌటుప్పల్ మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ చిరంజీవి యాదవ్‌ను రాంనగర్ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో కాలనీవాసులు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు అశోక్ గౌడ్, తూర్పునూరి మల్లేష్ గౌడ్, చెవగొని వెంకటేష్ గౌడ్, తూర్పునూరు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# షాప్‌లో లేని యూరియా 'యాప్'లో దొరుకుతుందా?

- ఫర్టిలైజర్ షాపులోకి వచ్చినవి వచ్చినట్లే ఖతండ
- ఆన్‌లైన్ యాప్‌తో కొత్త ఇబ్బందులు
- స్మార్ట్‌ఫోన్లు లేక బుక్ చేయలేక తిప్పలు

**వలిగొండ, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** దేశానికి అన్నం పెట్టే రైతుకు కష్టాలు కొత్తవి కావు. ప్రకృతి కరుణించకపోయినా విధానాలైనా ఆదుకుంటాయన్న ఆశతో సాగు చేస్తున్న రైతుకు, ప్రస్తుతం యూరియా సరఫరా వ్యవస్థ కొత్త ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. యూరియా లభ్యత విషయంలో అమలవుతున్న ఆన్‌లైన్ విధానం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా నిల్వలను యాప్‌లో పరిశీలిస్తే 'జీరో'గా చూపించడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. వరిలో కలుపు తీత అనంతరం సకాలంలో యూరియా వేయకపోతే పంట ఎదగదని, ఈ సమయంలో ఎరువు అందకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా దుకాణాల్లో ఎక్కడా నిల్వలు కనిపించకపోవడంతో రైతులు ఇతర మండలాలకు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. రవాణా ఖర్చులు అధికమై అదనపు భారం పడుతోందని వాపోతున్నారు. సకాలంలో ఎరువు అందకపోతే అప్పుల పాలవుతామనే భయం వ్యక్తం చేస్తున్నారు.






### లోడ్ వచ్చిన కొద్ది సేపటికే ఖాళీ

రైతుల ఆరోపణల ప్రకారం, యూరియా లోడ్ ఫర్టిలైజర్ దుకాణానికి చేరిన వెంటనే డీలర్ ఆన్‌లైన్‌లో నమోదు చేసిన కొన్ని నిమిషాల్లోనే అందుబాటులో ఉన్నవారు యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని ఎరువును తీసుకెళ్తున్నారు. దీంతో మిగతా రైతులకు నిరాశే మిగులుతోందని అంటున్నారు. లోడ్ వచ్చిన సమాచారం ముందుగా తెలిసిన వారికి మాత్రమే ప్రయోజనం కలుగుతోందని విమర్శిస్తున్నారు. ఇంకా స్మార్ట్‌ఫోన్ లేని రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. యాప్ విధానం వల్ల నిజంగా అవసరమైన వారికి యూరియా అందడం కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియాను సకాలంలో, సమానంగా అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. రైతు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విధానాల్లో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# 13వ వార్డు కౌన్సిలర్‌గా బత్తుల వాణి విప్లవ గౌడ్ ప్రమాణ స్వీకారం




**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్‌గా బత్తుల వాణి విప్లవ గౌడ్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా 13వ వార్డు కాలనీకి చెందిన సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ స్థానికులు ఆమెకు మద్దతు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవగోని వెంకటేష్ గౌడ్, తూర్పునూరి రవి గౌడ్, కడం వెంకటేష్, నల్ల బాలు యాదవ్, పాలకూర మహేష్ గౌడ్, బత్తుల భగత్ గౌడ్, చెవగోని మహేష్ గౌడ్, తూర్పునూరి సాయి గౌడ్, బొంగు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా హాజరై అభినందనలు తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తా



- బంగారిగడ్డ శ్రీ సంతోషిమాత దేవాలయ అభివృద్ధికి సహకారం
- 100 పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేయాలి
- డిగ్రీ కళాశాల కోసం పోరాటం
- ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులకు తాను ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తానని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో పలువురు కౌన్సిలర్ అభ్యర్థులకు గెలిచి వస్తే వార్డు అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో అండగా ఉంటానని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందులో భాగంగా పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ-దాస్‌కు ఇచ్చిన హామీ మేరకు బంగారిగడ్డ కాలనీలో అసంపూర్తిగా ఉన్న శ్రీ సంతోషిమాత దేవాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గర్భగుడిలో టైల్స్, గ్రానైట్ ఫ్లోరింగ్, చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు, బోరుబావికి మోటారు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చౌటుప్పల్‌లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని కోరారు. రాబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు ఈ అంశంపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే దిశగా పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. విద్య, వైద్యం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మున్సిపాలిటీలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. అనంతరం దేవాలయ చైర్మన్, మాజీ ఎంపీపీ చిక్కా నరసింహ నేత ఆధ్వర్యంలో భాస్కర్‌ను శాలువాతో సన్మానించారు.

# కొమరం భీమ్ కాలనీఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

- తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గోడం గణేష్
- విద్యుత్ ఎస్ ఈ కార్యాలయం ముట్టడి

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** కొమరం భీమ్ కాలనీలో నివ సి స్తున్న ఆదివాసీలకు ఇంటి నంబర్లు విద్యుత్ మీటర్లు వెం టనే మంజూరు చేయాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు.అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమ రం భీమ్ కాలనీ లో 2007 నుండి 2026 నేటి వరకు 19 సంవత్సరాలుగా నివసిస్తున్న ఆదివాసీలకు, ఇండ్లకు ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లు కే టాయించాలని డిమాండ్ చే స్తూ శుక్రవారం అదిలాబాద్ మున్సిపల్, టిజి ఎన్ పి డి సి ఎల్ ఎస్ ఈ, అదిలాబాద్ కా ర్యాలయంలో ముందర ఆది వాసీలు ధర్నా నిర్వహించారు. అనంతరం మెమోరాండం స మర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, వెట్టి మనోజ్ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడు తూ స్వాతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు గడిచి పోయి నప్పటికీ ఇప్పటికీ ఆదివాసు లకు కరెంటు లేక ఇంటి నెం బర్లు లేక విద్య వైద్యం లేక చాలా ఇబ్బందులు పడుతు న్నారని కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి తక్షణమే స్పం దించి కొమరం భీం కాలనీ ఆ దివాసుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ



రా ష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యద ర్శి ,గోడం రేణుక ఆదివాసి మ హిళా సంఘం జిల్లా అధ్యక్షు రాలు ,ఉయిక ఇందిర ఆదివా సి మహిళా సంఘం జిల్లా ఉ పాధ్యక్షురాలు ,సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జి ల్లా ప్రధాన కార్యదర్శి, గెడం విష్ణు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు,మర్సకుల అశోక్ విద్యార్థి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, దండిగే సందీప్ ఆత్రం గణపతి డివిజన్ కమి టీ అధ్యక్షులు,సోయం లలితా ఆదివాసి మహిళా సంఘం డి విజన్ అధ్యక్షురాలు, వేధమ ముకుంద రావు, మావల మం డల అధ్యక్షులు తొడసం ప్రకా ష్,మెస్రం తులసీ రాం కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యలపై శ్రద్ధ చూ పని రాష్ట్ర ప్రభుత్వం

- రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** జిల్లాలో రైతులు అప్పుల బా ధలు భరించలేక ఆత్మహత్య లు చేసుకుంటూనే ఉన్నారని వాటిని నివారించడానికి ప్ర భుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని, అసలు వాటి గురించే పట్టించు కోవ డంలేదని రైతు స్వరాజ్య వేది క జిల్లా అధ్యక్షుడు సంగీపు బొర్రన్న ఆరోపించారు. శుక్రవా రం తలమడుగు మండలం లోని రు య్యాడి గ్రామానికి చెందిన బొంకంటి సురేష్ అనే రైతు గత కొన్ని రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మ హత్మ చే సుకున్న కుటుంబాన్ని రైతు ఆత్మహత్యల నివారణ కమి టీ, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు ఆశన్న కలిశారు. ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కలిసి వారి నుం డి సమాచారం తీసుకుంటూ, తాను కౌలుకి తీసుకున్న వ్యవ సాయం చేస్తున్న పంట భూమి లో వేసిన పంటలకు అయినా ఖర్చులకి పంటకి పెట్టిన పెట్టు బడులు, దిగుబడులపై వారి కుటుంబ సభ్యుల ద్వారా స మాచారాన్ని అడిగి నమోదు చేసుకున్నారు. గత సంవత్స రం ఆగస్టు నుండి నవంబర్ వరకు కురిసిన అతి భారీ వ ర్షాలకి పంట ఎదుగకుండా మ రొక పక్క అధిక, అత్యల్ప వ ర్షపాతం నమోదు కావడంతో ఆశించినంత పంట దిగుబడి రాలేదని మనోవేదనకు గురై సాగుచేస్తున్న వ్యవసాయ భూమిలోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. ఈ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిఓ నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరి హారంతో పాటు ఈ కుటుంబా నికి ఆర్థిక భరోసా కల్పించే వి దంగా ప్రయత్నం చేయవల సిన అవసరం ఉందని అయ న అన్నారు. కుటుంబ యజ మానురాలికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, వీరి పిల్లలకు ఉన్నతమైన ఉ చిత విద్య, వైద్యాన్ని అందిం చే విదంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, గ్రామీణ ప్రాం తాలల్లో వ్యవసాయ శాఖవా రు, రెవెన్యూ సిబ్బంది కలిసి రైతు ఆత్మహత్యలు జరుగ కుండా గ్రామ గ్రామాన అవ గా హనా సదస్సులు నిర్వహించా లని అన్నారు. ప్రతి రైతుకి ఆర్థిక భరోసా కల్పించే విదం గా చిరు ధాన్యాలపై, ఆకు కూ రగాయల సాగును ప్రోత్స హించే విదంగా నెలసరి ఆదా యం 15,000 రూపాయలు ఉండే విదంగా ప్రయత్నం చే యవలసిన అవసరం ఉందని అన్నారు. ఇందులో కిసాన్ మి త్ర ఫీల్డ్ కోఆర్డినేటట్ రమా కాంత్, సంఘ సభ్యులు అశో క్, ఆశన్న తో తదితరులు పా ల్గొన్నారు.



# అందరి సహకారంతో ఆదిలా బాద్ మున్సిపల్ పీఠం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20 (తొలివెలుగు):** భూ కబ్జాకోరు ఎమ్మెల్యే పా యల్ శంకర్ కబంధ హస్తాల నుండి మున్సిపల్ ను, పట్టణ ప్రజలను కాపాడేందుకు ము న్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠించిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన క్యాం పు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు.మత విద్వేషాలతో రెచ్చగొట్టి ప్రజల ను భయాందోళనలకు గురిచే సే పార్టీకి మున్సిపల్ పీఠం ద క్క కూడదనే సెక్యులర్ పార్టీ లు , ఇండిపెండెట్ల మద్దతు కూడగట్టామన్నారు. వారి స హకారంతో మున్సిపల్ చైర్ ప ర్సన్ గా బండారి అనూష సతీ ష్ ను ఎన్నుకోవడం ఆనందం గా ఉందన్నారు.ఇందుకు సహ కరించిన బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర కౌన్సిలర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఓట్లే సి తమ పార్టీ కౌన్సిలర్లను గెలిపించిన బల్దియా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రౌడీ షీటర్ల అండతో అధికారులను ప్రజలను బెదిరించి భూములు లాక్కునే పాయల్ గ్యాంగ్ దు ర్మార్గ సంస్కృతికి చరమగీతం పలుకుతామన్నారు. ఆదిలాబాద్ నుండి తరిమి కొట్టేరోజు త్వరలో వస్తుందన్నారు. నూ తనంగా ఎన్నికైన చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ పై తనకు పూర్తి



విశ్వాస ముంద న్నారు. ఆదిలాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ టౌన్ గా అభివృద్ధి చేస్తుందని, దోమలు లేని పట్ట ణంగాతీర్చి దిద్దు తుందన్నా రు. తనకు ఆడబిడ్డలు లేరని అనూషను స్వంత చెల్లిగా భా విస్తున్నానని ఆమె ఎన్నిక కా వడం తనకు ఎంతో ఆనందం గా ఉందన్నారు. ప్రజల ఆశీ ర్వాదంతో అత్యధిక ఓట్లు పొందినట్టు తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల సమ యం లోనూ కాంగ్రెస్ ఓట్ షేర్ గణనీయంగా పెరిగిందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల స మయానికల్లా కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవ ర్గం లో ఇంకా బలమైన శక్తిగా ఎ దుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యక ర్తలను కంటికి రెప్పలా కాపా డుకుంటామన్నారు.పార్టీ కో సం కష్టపడే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నా రు. మళ్లీ మరోమారు రాష్ట్రం లో రేవంత్ రెడ్డిని సిఎం చేయ డం, అటు కేంద్రంలో రాహుల్ గాంధీని పీయంగా చూడడం తమ లక్ష్యమన్నారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష,ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ అడ్డి భో జా రెడ్డి, కౌన్సిలర్ మంగేష్ , శాంతన్ రావు, రాందాస్ నాక్లే, సుధాకర్ గౌడ్, భూపల్లి శ్రీధర్ , శ్రీలేఖ, రఫీక్, బండారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రీసేల్..ఈజీ డీల్..

**కొంత కాలంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ రీసేల్ మార్కెట్ అంటూ ప్రత్యేకమైన ఒరవడిని సృష్టిస్తోంది. కొత్త కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టులతో పాటు రీసేల్ మార్కెట్ అత్యంత వేగంగా పెరుగుతున్న విభాగంగా మారింది. పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువగా ఉంటాయని భావించి ఈ రంగంలోకి అనేక మంది ప్రవేశిస్తున్నారు. ప్రాపర్టీ కొనుగోలు, విక్రయాల్లో వినియోగదారులు, ఇన్వెస్టర్లు, బ్రోకర్లకు సమానంగా లాభాలు అందించడంలో ఈ రీసేల్ సెగ్మెంట్ కీలకపాత్ర పోషిస్తోంది. అదే సమయంలో నగర జీవనశైలిపై కూడా స్పష్టమైన ప్రభావం చూపుతోంది.**



హైదరాబాద్‌లో ఐటీ, కార్పొరేట్ ఉద్యోగావకాశాలు పెరిగే కొద్దీ, వలసలు పెరుగుతున్నాయి. దీంతో స్థిరమైన నివాసాల కోసం డిమాండ్ వేగంగా పెరిగింది. చాలా మంది రెడీ టు మూవ్ ఇళ్లు, వెంటనే ఉపయోగించుకునే ఫ్లాట్లకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కొత్త కన్‌స్ట్రక్షన్ కోసం ఏళ్ల తరబడి ఎదురు చూడటం కంటే రీసేల్ ప్రాపర్టీ తీసుకోవడం సౌకర్యంగా మారింది. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు, ఉద్యోగస్తులు, ప్రొఫెషనల్స్ ఆసక్తి కనబరుస్తున్నారు.

**సులభంగా బ్యాంక్ లోన్లు..**

రీసేల్‌లో ప్రధానంగా పెట్టుబడి తక్కువ. కొత్త వెంచర్ల వంటి భారీ ఖర్చులు, మార్కెటింగ్ వ్యయాలు, ప్రీలాంచ్ ప్రకటనలు, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ వంటి ఖర్చులు ఉండవు. ఇప్పటికే ఉన్న ఇళ్లు, ఫ్లాట్లు, ప్లాట్లు తిరిగి మార్కెట్లోకి తీసుకురావడం వల్ల రిస్క్ కూడా తక్కువ. రీసేల్ ప్రాపర్టీలకు సాధారణంగా రెడీ డాక్యుమెంటేషన్ ఉండటం, బ్యాంక్ లోన్లు సులభంగా లభించడం, వాస్తు/ప్రాంతీయ వివరాలు ఇ ప్పటికే తెలిసి ఉండటం కొనుగోలుదారులకు అదనపు నమ్మకాన్ని ఇస్తుంది. ఇదే కారణంగా ఈ రంగంలో ఇన్వెస్టర్లు కూడా వేగంగా పెట్టుబడి పెడుతున్నారు. ఈ రంగంలో ఏజెంట్లకు భారీ కమీషన్లు ఇచ్చే వ్యవస్థ తగ్గిపోతోంది. డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు, రియల్ ఎస్టేట్ లిస్టింగ్ యాప్‌లు, సోషల్ మీడియా మార్కెటింగ్‌తో ప్రాపర్టీ యజమానులు నేరుగా కస్టమర్లతో మాట్లాడే అవకాశం పెరిగింది. ప్రధానంగా మధ్యవర్తి ఖర్చులు తగ్గి, విక్రేతలకు ఎక్కువ లాభం, కొనుగోలుదారులకు తక్కువ ధరకు లభిస్తోంది. ఈ మార్పు రియల్ ఎస్టేట్ లావాదేవీలను మరింత పారదర్శకంగా చేస్తోంది. రెడీ ఇళ్లకు అధిక డిమాండ్ హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలు.. శంషాబాద్, షాద్‌నగర్, ఫ్యూచర్ సిటీ ప్రాంతాల్లోని ప్లాట్లు, వెంచర్లు.. కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, మణికొండ, బాచుపల్లి వంటి ప్రాంతాల్లో రీసెల్ మార్కెట్ చురుగ్గా మారింది. ఐటీ ఉద్యోగస్తులు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతాల్లో రెడీ ఇళ్లకు డిమాండ్ నిరంతరం ఉంటుంది. ఇక అపార్ట్‌మెంట్లతో పాటు విల్లాలు, సొంత గృహాలు, జీ ప్లస్%-%1, జీ ప్లస్%-%2 హౌసింగ్ యూనిట్లు కూడా పెద్ద సంఖ్యలో రీసేల్ అవుతున్నాయి. లైఫ్‌స్టైల్ కోణం నుంచి చూస్తే రీసేల్ మార్కెట్ నగర జీవనశైలిలో కొత్త అనుభవాన్ని తెచ్చింది. ఉద్యోగ మార్పులు, నగరాల మధ్య తరలింపు, వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ విస్తరణ.. వంటివి వేగంగా జరిగే ఈతరం వెంటనే మకాం మార్చుకునేందుకు వీలైన ఇళ్లు ప్రధాన అవసరంగా మారాయి. ఈ అవసరాన్ని తీర్చడంలో రీసేల్ సెగ్మెంట్ కీలక పాత్ర పోషిస్తోంది. భద్రత, రవాణా సౌకర్యాలు, స్కూళ్లు, హాస్పిటల్స్, మార్కెట్లు తదితర వాటిని చూసుకునే ఇంటిని నిర్మించుకుంటారు. దీంతో వారి వద్ద నుంచి కొనుగోలు చేసిన వారికి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

## భవిష్యత్‌లో మరింత బలపడే అవకాశం

ప్రస్తుత మాంద్యం పరిస్థితుల్లో సురక్షిత పెట్టుబడిగా ఇన్వెస్టర్లు దీనికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అలాగే, రెంటల్ ఇన్‌కమ్ కోసం ఇళ్లు కొనుగోలు చేసే వారికి రీసేల్ ప్రాపర్టీలు తక్షణ లాభం అందిస్తున్నాయి. నగర వృద్ధి వేగం పెరగడంతో భవిష్యత్తులో ఈ మార్కెట్ మరింత బలపడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో రీసేల్ విభాగం సంప్రదాయ కొనుగోలు, అమ్మకాల నమూనాను మార్చి, కొత్త తరానికి అనుగుణంగా జీవన శైలిని ప్రతిబింబించే ట్రెండ్‌గా ఎదుగుతోంది. ఈ వినూత్న మార్పులు, తక్కువ రిస్క్, ఎక్కువ లాభాలు, స్మార్ట్ లివింగ్ అవసరాల కలయికగా ఈ రంగాన్ని రాబోయే రోజుల్లో మరింత ప్రాధాన్యంతో ముందుకు నడిపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.




## ఒక రీఛార్జ్.. ఏడాది పాటు డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్

రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్-ఐడియా ఎప్పటికప్పుడు తమ కస్టమర్ల కోసం లేటెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ ప్రవేశపెడుతున్న సమయంలో బీఎస్ఎన్ఎల్ కూడా.. ఇదే బాటలో పయనిస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పుడు 365 రోజుల ప్లాన్ పరిచయం చేసింది. ఈ లేటెస్ట్ రీఛార్జ్ ప్లాన్ గురించి పూర్తి వివరాలు ఈ కథనంలో చూసేద్దాం. బీఎస్ఎన్ఎల్ పరిచయం చేసిన రూ. 2399 ప్లాన్.. ఏడాది వ్యాలిడిటీతో వస్తుంది. రోజుకి 2జీబీ డేటా, 100 ఎస్ఎమ్ఎస్‌లు, అపరిమిత కాల్స్ ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకోవడం ద్వారా పొందవచ్చు. ఈ విషయాన్ని బీఎస్ఎన్ఎల్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొంటూ.. నాన్ స్టాప్ కనెక్షన్ అని పోస్ట్ చేసింది. సంవత్సరం ప్లాన్ కోరుకునేవారికి ఈ ప్లాన్ అనుకూలంగా ఉంటుంది. ఈ రీఛార్జ్ ప్లాన్ ధర రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ కంటే తక్కువే. దీన్నిబట్టి చూస్తుంటే.. బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం ఎప్పటికప్పుడు కొత్త ప్లన్స్ పరిచయం చేస్తూ ముందుకు సాగుతుందని స్పష్టమవుతోంది.

## బీమాలో 100% ఎఫ్‌డీఐ.. విదేశీ పెట్టుబడులకు తలుపులు బార్లా తెరిచిన మోదీ సర్కారు

కేంద్ర క్యాబినెట్ నిర్ణయం.. స్థానిక సంస్థలకు గట్టి పోటీ

పాలసీదారులకు ఒనగూరే ప్రయోజనం ఎంత?




న్యూఢిల్లీ: దేశీయ బీమా రంగం.. పరదేశీ సంస్థల గుప్పిట్లోకి వెళ్తోంది. అవును.. విదేశీ పెట్టుబడులకు మోదీ సర్కారు తలుపులు బార్లా తెరిచింది. భారత్‌లో ఆయా దేశాల కంపెనీలు స్వేచ్ఛగా బీమా వ్యాపారం చేసుకోవడానికి శుక్రవారం కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగానే ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు అనుమతించాలని నిర్ణయించింది.ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ఈ మేరకు బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్రం చూస్తున్నది. అయితే ఈ నెల 19తో ఈ సెషన్ ముగియనున్న విషయం తెలిసిందే. దీంతో వచ్చే వారం సభకు బిల్లు పరిచయం కానుందని చెప్తున్నారు. ఇంకా చెప్పాలంటే సోమవారమే తేవచ్చని తెలుస్తున్నది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రకటించిన బడ్జెట్‌లోనే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. దేశీయ బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐని అనుమతించే ప్రతిపాదనను పేర్కొన్నారు. దానికి అనుగుణంగానే ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీలో నిర్ణయం వెలువడింది.

## వెండి కిలో రూ.2 లక్షలు.. రూ 5,100 పెరిగిన కిలో ధర

వెండి రికార్డుల మీద రికార్డులు బద్దలుకొడుతున్నది. కిలో ధర ఏకంగా రూ. 2 లక్షలకు చేరువైంది. పెరుగుతున్న వెండి శుక్రవారం మరోమెట్టు పైకి ఎక్కింది. కిలో ధర రూ. 5,100 ఎగబాకి రూ. 1,99,500 పలికింది. ఈ ధరలు దేశ రాజధాని న్యూఢిల్లీ మార్కెట్‌కు సంబంధించినవి. గురువారం రూ. 2,400 పెరిగిన కిలో ధర బుధవారం రికార్డు స్థాయిలో రూ. 11,500 పెరిగిన విషయం తెలిసిందే. గడిచిన మూడు రోజుల్లో కిలో ఏకంగా 20 వేల వరకు అధికమైంది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో ధరలు పుంజుకుంటున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. వెండితోపాటు పసిడి పరుగులు పెట్టింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ. 1,100 ఎగబాకి రూ. 1,33,600 పలికింది. అంతకుముందు ఇది రూ. 1,32,490గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ గోల్డ్ ధర రూ. 2,450 ఎగబాకి రూ. 1,33,200కి చేరుకోగా, 22 క్యారెట్ ధర కూడా అంతేస్థాయిలో పెరిగి రూ. 1,22,100 పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 64 డాలర్లు ఎగబాకి 4,377 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, అలాగే వెండి 65 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

## కార్లపై డిస్కౌంట్లే.. డిస్కౌంట్లు.. రూ 2 లక్షల వరకు ఇస్తున్న ఆటోమొబైల్ సంస్థలు




**వాహన కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు డిస్కౌంట్లను తెరపైకి తీసుకొచ్చాయి. రూపాయి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో ఒకవైపు ధరలు పెంచుతున్న సంస్థలు..మరోవైపు పలు మాడళ్లపై భారీగా రాయితీలు ఇస్తున్నట్టు ప్రకటించాయి. ప్రతియేడాది డిసెంబర్ నెలలో రాయితీలు ప్రకటించే సంస్థలు, డీలర్లు ఈసారి కూడా భారీ స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చాయి.**

తమ వద్ద ఉన్న స్టాక్‌ను క్లియర్ చేసుకోవడానికి డిస్కౌంట్ల రూపంలో అందిస్తున్నాయి. నూతన సంవత్సరంలో నూతన కార్లను మాత్రమే కొనుగోలుదారులకు అందించాలనే ఉద్దేశంతో కొందరు డీలర్లు పాత కారును మాకు ఇచ్చివేయండి..కొత్త కారుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకండని ప్రకటనలు కూడా విడుదల చేశాయి. దేశీయ, అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజాలు ఈసారి ఒక అడుగుముందుకేసి తమ వాహనాలపై రూ. 2.4 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించనున్నట్టు ప్రకటించాయి. వీటిలో కార్ల తయారీలో అగ్రగామి సంస్థలైన మారుతి సుజుకీ, టాటా మోటర్స్, హోండా, హ్యుందాయ్‌లు పలు మాడళ్లపై డిస్కౌంట్ ఇస్తున్నాయి. ఆర్థిక ప్రయోజనాలలో క్యాష్ డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ ఆఫర్లు, బీమా, విడిభాగాలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నాయి. అత్యధికంగా రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల లోపు ధర కలిగిన మాడళ్లపై అధికంగా డిస్కౌంట్లు ఇస్తున్నాయి కంపెనీలు.

**టాటా మోటర్స్ ఈవీ కార్లపై డిస్కౌంట్లు**

- కర్వ్ ఈవీపై రూ. 1.71 లక్షల వరకు
- నెక్సాన్ ఈవీపై రూ. 1.41 లక్షలు
- టియాగో ఈవీపై రూ. 1.30 లక్షల రాయితీ
- పంచ్ ఈవీపై రూ. 1.20 లక్షల డిస్కౌంట్ టయోటా కార్లపై రాయితీ
- ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ గ్లాంజాపై రూ. 80 వేలకు రాయితీ, అదనంగా ఐదేండ్ల వ్యారెంటీ కూడా
- టైజర్‌పై రూ. 42,500 రాయితీని, రుమియన్‌పై రూ. 30 వేల డిస్కౌంట్
- హైరైడర్ ఈ మాడల్‌పై రూ. 40 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.
- హ్యూందాయ్ ఆఫర్లలివే..
- ఎక్స్‌టర్‌పై రూ. 1.74 లక్షల వరకు
- ఐ20పై రూ. 1.68 లక్షలు
- గ్రాండ్‌ఐ10 నియోస్‌పై రూ. 1.43 లక్షలు
- వెర్నాపై రూ. 1.35 లక్షల వరకు
- అల్కజార్ మాడల్‌పై 1.15 లక్షల బెనిఫిట్స్
- ఔరాపై రూ. 1.11 లక్షల రాయితీ
- హోండా కార్స్ ఆఫర్లు ఇవే:
- ఎలివేట్ మాడల్‌పై రూ. 1.76 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు
- సిటీ మాడల్‌పై రూ. 1,57,700 వరకు రాయితీ, ఏడేండ్ల వ్యారెంటీ
- అమేజ్ సెకండ్ జనరేషన్‌పై రూ. 98 వేల వరకు ప్రయోజనాలు
- మారుతి కార్లపై రాయితీ
- వ్యాగన్ ఆర్‌పై రూ. 58,100 వరకు ప్రయోజనాలు(నగదుంఎక్స్ఛేంజ్ంఅదనపు బెనిఫిట్స్)
- స్విఫ్ట్ మాడల్‌పై రూ. 55 వేల డిస్కౌంట్
- ఆల్టో కారుపై రూ. 52,500 రాయితీ
- ఎస్-ప్రెస్సో, సెలేరియో, ఎకో మాడళ్లపై రూ. 52,500 డిస్కౌంట్
- బ్రెజ్జాపై రూ. 40 వేల వరకు రాయితీ
- డిజైర్‌పై రూ. 12,500, ఎర్టిగాపై రూ. 10 వేల వరకు రాయితీ
- గ్రాండ్ విటారాపై రూ. 2.4 లక్షల వరకు బెనిఫిట్స్ కల్పిస్తున్నది.
- ప్రీమియం మల్టీపర్పస్ వాహనమైన ఇన్విక్టోపై రూ. 2.15 లక్షల డిస్కౌంట్

# నాకు ముందే తెలుసు..




కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం జన నాయగన్ తెలుగులో ప్రజల నాయకుడు టైటిల్‌తో వస్తోంది. ఈ చిత్రం ముందుగా నిర్ణయించిన ప్రకారం జనవరి 9నే ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉంది. అయితే జననాయగన్‌కు సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో విజయ్ టీం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. రాజకీయ కారణాలతో జననాయగన్ సినిమాకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఇప్పటికే టీవీకే ఆరోపిస్తోంది. కాగా ఇటీవలే సెన్సార్ బోర్డు సుప్రీంకోర్టు కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఒకవేళ నిర్మాతలు ఏదైనా అప్పీలు చేస్తే తమ వాదనలు వినకుండా ఎలాంటి ఆదేశాలు జారీ చేయొద్దని సెన్సార్ బోర్డు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. అయితే ఇప్పటివరకు సినిమా చిక్కులకు సంబంధించి ఎలాంటి కామెంట్ చేయలేదు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశలో మునిగిపోతున్నాయి. తాజాగా దీనిపై క్లారిటీ ఇచ్చేశాడు విజయ్. ఓ నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నా పొలిటికల్ ఎంట్రీ కారణంగా నా జననాయగన్ మూవీ నిర్మాత ఇబ్బందులు పడుతుండటం బాధగా ఉంది. నా రాజకీయారంగేట్రం వల్ల నా సినిమా ప్రభావితమవుతుందని తెలుసు. దీనిపై నేను ముందే మానసికంగా సిద్ధమయ్యానన్నాడు విజయ్. సుమారు 500 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. మరి సెన్సార్ సమస్యలు ఎప్పుడు క్లియరవుతాయి.. సినిమా విడుదల ఎప్పుడు అవుతుందనేది డైలామా నెలకొంది. కార్తీ (ఖాకీ) ఫేం హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నఈ చిత్రం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీకి అనిరుధ్ సంగీతం అందిస్తుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ నిర్మిస్తోన్న ఈ మూవీలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీ రోల్‌లో కనిపించనున్నారు. మమితా బైజు, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్, నరైన్, ప్రియమణి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# దుబాయ్‌లో అల్లు శిరీష్‌నయనిక ప్రీ వెడ్డింగ్ సంబరాలు

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, హీరో అల్లు శిరీష్ త్వరలోనే వివాహ బంధంలోకి అడుగు పెట్టబోతున్నాడు. తన ప్రేయసి నయనికను ఈ ఏడాది మార్చిలో పెళ్లి చేసుకోనున్న శిరీష్, పెళ్లికి ముందే దుబాయ్‌లో గ్రాండ్‌గా ప్రీ వెడ్డింగ్ పార్టీ నిర్వహించాడు. కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రులతో కలిసి జరిగిన ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. మార్చిలో జరిగే వివాహానికి ముందు శిరీష్‌నయనిక జంట దుబాయ్‌లో ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్స్ కోసం ప్రత్యేకంగా ఈ పార్టీని ప్లాన్ చేశారు. అల్లు అర్జున్ స్నేహారెడ్డి దంపతులతో పాటు అల్లు కుటుంబం మొత్తం ఈ సంబరాల్లో పాల్గొంది. జే1 బీచ్ ప్రాంతంలో, సముద్రంలో ప్రయాణిస్తున్న బోటులో జరిగిన పార్టీ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పార్టీలో శిరీష్ షాంపైన్ బాటిల్ ఓపెన్ చేసి స్ప్రే చేయగా, చుట్టూ ఉన్న అతిథులంతా చప్పట్లతో హోరెత్తించారు. ఆ సమయంలో పక్కనే నిలబడ్డ అల్లు అర్జున్ నవ్వుతూ కనిపించాడు. శిరీష్, నయనిక ఇద్దరూ షాంపైన్‌ను షేర్ చేసుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వీడియోలు అభిమానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రీ వెడ్డింగ్ పార్టీకి సంబంధించిన మరో హాట్ టాపిక్‌డ అల్లు అర్జున్ ధరించిన షర్ట్. జే1 బీచ్‌లో తీసిన వీడియోలో స్నేహారెడ్డి వైట్ కలర్ డ్రెస్‌లో స్టైలిష్‌గా కనిపించగా, అల్లు అర్జున్ మాత్రం వెర్సాస్ (ఎవతీయిఖెవ) ప్రింటెడ్ సిల్క్ ట్విల్ షర్ట్లో అదిరిపోయాడు. ఆ బ్రాండ్ అధికారిక వెబ్‌సైట్ సమాచారం ప్రకారం, ఈ షర్ట్ ధర రూ. 1,39,600 కావడం విశేషం. దీంతో అల్లు అర్జున్ లుక్ మరోసారి ఫ్యాషన్ ప్రియుల దృష్టిని ఆకర్షించింది. అల్లు శిరీష్ తన తాత, దిగ్గజ నటుడు అల్లు రామలింగయ్య జయంతి సందర్భంగా నయనికను వివాహమాడనున్నట్లు అక్టోబర్ 1, 2025న అధికారికంగా ప్రకటించాడు. ఈ జంట అక్టోబర్ 31, 2025న హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా ఎంగేజ్‌మెంట్ చేసుకుంది. మార్చి 6, 2026న శిరీష్‌నయనిక వివాహం జరగనుండగా, ఇదే రోజు అల్లు అర్జున్ స్నేహారెడ్డి మ్యారేజ్ డే కావడం మరో విశేషం. ఇటీవల ట్రెండింగ్‌లో ఉన్న ఓ రీల్ ద్వారా ఈ పెళ్లి తేదీని శిరీష్ స్వయంగా వెల్లడించాడు. మొత్తానికి, అల్లు కుటుంబంలో మరో పెళ్లి వేడుకకు కౌంట్‌డౌన్ మొదలవ్వగాడ దుబాయ్ ప్రీ వెడ్డింగ్ పార్టీతో సంబరాలకు ఇప్పటికే స్టార్ట్ పడిపోయింది.



# ఓటీటీ డేట్ లాక్ చేసుకున్న 'మన శంకర వరప్రసాద్ గారు'!?

ఈ సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో వచ్చి రీజనల్ ఇండస్ట్రీ హిట్ గా నిలిచిన చిత్రమే "మన శంకర వరప్రసాద్ గారు". మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి కాంబినేషన్లో చేసిన ఈ సినిమా భారీ వసూళ్లు కొల్లగొట్టి బాక్సాఫీస్ దగ్గర దుమ్ము లేపింది. ఇలా థియేటర్స్ లో ఇప్పుడు వరకు మంచి రన్ ని కొనసాగిస్తూ వచ్చిన ఈ సినిమా ఫైనల్ గా ఓటీటీ రిలీజ్ డేట్ ని ఫిక్స్ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమా హక్కులు జీ 5 సొంతం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఇందులో ఈ ఫిబ్రవరి 11 నుంచి అలా పాన్ ఇండియా భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి వస్తుంది అని తెలుస్తోంది. సో దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి భీమ్స్ సంగీతం అందించగా నయనతార హీరోయిన్ గా నటించింది. అలాగే వెంకీ మామ సాలిడ్ కామియో చేసి సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. అలాగే సుష్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మాణం వహించారు.




# దీపిక స్థానంలో సాయి పల్లవి!

రెబెల్ స్టార్ ప్రభాస్ ఇటీవల ది రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ ఫాంటసీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో వసూళ్లను రాబట్టలేక పోయింది. దీని తర్వాత ఏమిటనే చర్చ జరుగుతన్న నేపథ్యంలో కల్కి2 వచ్చే నెలలో సెట్స్ మీదకు తీసుకురాబోతున్నారని, ఇందుకోసం ప్రభాస్ ఫిబ్రవరిలో 10 రోజులు కాల్షీట్లు కూడా కేటాయించాడని వార్తలు వస్తున్నాయి. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ డ్రాగన్ మూవీతో బిజీగా ఉన్నందున.. ముందుగా నాగ్ అశ్విన్ తో కల్కి 2898 ఏడీ పార్ట్-2 పూర్తి చెయ్యాలని నిర్ణయించుకున్నాడట. ఇక కల్కి 2లో దీపికా భాగం కాదని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. దీంతో ఆమె స్థానంలో ఎవరిని తీసుకుంటారనే చర్చ నడిచింది. ఈ క్రమంలో పలువురు హీరోయిన్ల పేర్లు తెర మీదకు వచ్చాయి. ఇందులో భాగంగా సాయి పల్లవి పేరు గట్టిగా వినిపిస్తోంది. పార్ట్-2లో ఆమె కల్కికి జన్మనివ్వబోతోంది. అంటే దాదాపు రెండో భాగం కథంతా ఆ పాత్ర చుట్టూనే తిరుగుతుంది. అలాంటి బలమైన పాత్రను ఇప్పుడు సాయి పల్లవి అయితే మోయగలదని మేకర్స్ భావిస్తున్నారట.

